కుటమి ప్రభుత్వం నిర్ణయంపై అగ్రిగోల్డ్ బాధితులు హర్షం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ ఆస్తులు వేలం వేయడానికి (జీవో నెంబర్ 519) రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. విజయనగరం జిల్లా అగ్రిగోల్డ్ కమిటీ అధ్యక్షులు మజ్జి సూరప్పడు అధ్యక్షతన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి జిల్లా కమిటీ హర్షం తెలుపుతుందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సిపిఐ అమర భవనంలో నిర్వహించిన అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం లో భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించారు. జిల్లా జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద ఎత్తున కదిలి రావాలని కోరారు. ఈ సమావేశంలో లంక శంకర్రావు,శ్రీనివాసు, బంగార్రాజు, టీ.శ్రీనివాసు పాల్గొన్నారు.

ఉద్యమించిన పీఏసీఎస్ ఉద్యోగులు

- విధుల నుండి తొలగిస్తే సహించేది లేదు
- ఉద్యోగులపై సీఈవో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కామేశ్వరరావు

విశాలాంధ్ర- విజయనగరం టౌన్ : జిల్లా కేంద్ర సహకార బ్యాంకులలో 2019 నుండి సంఘంలో పనిచేస్తున్న సిబ్బందిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యారావు, రామునాయుడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వద్ద భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి సీఈవో ఉమామహేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన సీఈవో సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.కామేశ్వరరావు మాట్లాడుతూ 2019 నుండి సంఘంలో పనిచేస్తున్న సిబ్బందిపై సీఈవో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా లక్కీ దాం పిఎసిఎస్ లో 2019 తర్వాత జాయిన్ అయిన కంప్యూటర్ ఆపరేటర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన కరువు భత్యంపై ఇచ్చిన సర్కులర్ అమలు చేయాలన్నారు.అర్హత సాధించిన ఉద్యోగులకు సీఈవోగా పదోన్నత కల్పించి సంఘాలలో బదిలీ చేయాలన్నారు. సంఘంలో సీఈవోలుగా పనిచేస్తూ డిసిసిబి కోటాలో అర్హత సాధించిన వారికి తక్షణమే డిసిసిబిల నందు పోస్టింగ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి నారాయణరావు, ఏవి సత్యనారాయణ, గిరిబాబు, ఆర్ వి జె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అమ్మకాలపై ఆకస్మిక దాడులు

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలో నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలపై ఆకస్మిక దాడులు నిర్వహించిన ప్రజారోగ్య సిబ్బంది 1,110 కేజీల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, తన బృందంతో కలిసి నగరంలో వివిధ ప్రాంతాలలో ప్లాస్టిక్ విక్రయ దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. శుక్రవారం ఉదయం పి.డబ్ల్యు.మార్కెట్ లో ఉన్న ప్లాస్టిక్ దుకాణాల వద్దకు వెళ్లి నిషేధిత ప్లాస్టిక్ అమ్మకాలను గుర్తించి మొత్తం 1,110 కేజీల ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని మధురవాడ లో ఉన్న జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు తరలించి వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దాలన్న ధ్యేయంతో తాము కృషి చేస్తున్నప్పటికీ కొందరు వ్యాపారస్తులు అనధికారికంగా ప్లాస్టిక్ విక్రయాలను సాగిస్తున్నారన్నారు. ఎన్నోసార్లు హెచ్చరించినప్పటికీ బేఖాతరు చేస్తూ ప్లాస్టిక్ ను విక్రయిస్తూ ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్నారన్నారు. ఇక నుండి నిరంతరం దాడులు నిర్వహించి ప్లాస్టిక్ అమ్మకాలను నియంత్రిస్తామన్నారు. ప్రతిరోజు ప్లాస్టిక్ వినిమయం జరగకుండా పూలు, కూరగాయల దుకాణాలు ఇతరత్రా చిన్నచిన్న దుకాణాల వద్దకు వెళ్లి తమ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారన్నారు. అయితే కొంత మంది నిబంధనలను అతిక్రమించి ప్లాస్టిక్ అమ్మకాలు సాగించడంతో నగరంలో ప్లాస్టిక్ వినిమియం జరుగుతున్నట్లుగా గుర్తించా మన్నారు. దీంతో ఆకస్మిక దాడులు చేపట్టాలని ఆదేశించడంతో 1,110 కేజీల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు స్వాధీనం చేసుకొని, ఎనర్జీ ప్లాంట్ కు తరలించామన్నారు. ఇక నుండి ఎవరైనా నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయించినట్లు గుర్తిస్తే అటువంటి సరుకును స్వాధీనం చేసుకోవడంతో పాటు, భారీ అపరాధ రుసుములను విధించి, దుకాణాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలకు కూడా చేపడుతామని హెచ్చరించారు. ఈ ఆకస్మిక దాడుల్లో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, అంజిబాబు, రవి శేఖర్, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నవ సమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయుడు పూలే

- జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్
- ఘనంగా జ్యోతిబా పూలే 199వ జయంతి
- 400 మంది లబ్దిదారులకు రుణాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం : 200 ఏళ్ల క్రితమే నవ సమాజ స్థాపనకు బాటలు వేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనియాడారు. మహాత్మా జ్యోతిబా పూలే 199వ జన్మదినోత్సవ వేడుకలు కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా కలెక్టరేట్ సమీపంలోని పూలే, సావిత్రిబాయి విగ్రహాలకు జిల్లా కలెక్టర్ అంబేద్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జయంతి సభ నిర్వహించారు. పూలే చిత్రపటానికి అతిధులంతా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, సమాజానికి పూలే చేసిన సేవలను శ్లాఘించారు. సమాజంపై చెరగని ముద్ర వేసిన ఆ మహనీయుడు పుట్టిన 199 ఏళ్ల తరువాత కూడా, స్మరించుకోవడం పూలే గొప్పదనానికి నిదర్శనమని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కంటే ముందే నవ సమాజ సాధనకు పూలే పునాది వేశారని అన్నారు. ఆయన ఆలోచనలు, కృషి ఫలాలు నేటి తరం అందుకుంటోందని చెప్పారు. పూలే సహధర్మచారిని సావిత్రిభాయి పూలే స్త్రీవిద్యకోసం పాటుపడ్డారని చెప్పారు. వారి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడమే పూలే దంపతులకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో పూలే భవన నిర్మాణానికి, అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర తూర్పుకాపు ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, పూలే ను భారత సామాజిక విప్లవోద్యమ పితగా పేర్కొన్నారు. ఆయన సంఘ సంస్కర్తగా, ఒక నాయకుడిగా, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన వ్యక్తిగా, స్త్రీవిద్యకు ఆద్యుడిగా సమాజానికి బహుముఖ సేవలను అందించారని కొనియాడారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, సుమారు 150 ఏళ్ల క్రితమే ఎంతో దూరదృష్టితో ఆలోచించి, సమాజ చైతన్యానికి కృషి చేసిన పూలే మహాత్ముడుగా పిలవబడ్డారని అన్నారు. వారి విలువలు, సిద్దాంతాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సుమారు 400 మంది బిసిలకు రుణాలను, ఉపకరణాలను పంపిణీ చేశారు. పూలే ఏకపాత్రాభినయాన్ని అద్భుతంగా ప్రదర్శించిన ప్రముఖ కళాకారుడు ఆర్‌బి రామానాయుడును సత్కరించారు. అంతకుముందు వివిధ బిసి సంఘాల నాయకులు ముద్దాడ మధు, వై.శంకర్రావు, విజయలక్ష్మి, గొలగాని రమేష్, కిల్లంపల్లి ఆచారి తదితరులు మాట్లాడుతూ జ్యోతిరావు గొప్పదనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా బిసి సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ, బిసి కార్పొరేషన్ ఇడి వెంటోజీరావు, ఏబిసిడబ్ల్యూఓలు, సంక్షేమాధికారులు, జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పారాది వంతెన నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం పారాది గ్రామంలో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) అధికారులతో కలిసి పరిశీలించారు.తమ తాత ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ఆఖరి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన వంతెన ఇప్పటివరకు ఎంతో దృఢంగా ఉందని, భారీ వాహనాల రాకపోకలు కారణంగా ఇప్పుడు బలహీన పడడంతో నూతన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించామని అన్నారు. ఈ వంతెన నిర్మాణం తమ రాజ కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. ఇప్పటివరకు ఉన్న వంతెన తమ తాత గారు నిర్మించినదని, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వంతెన తమ అన్న సుజయ్ కృష్ణ రంగారావు మంజూరు చేయించగా, ఇప్పుడు తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కార్య రూపుదాల్చడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు . ఈ వంతెన నిర్మాణంలో నాణ్యతాపరంగా ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని విలేకరుల సమక్షంలో తెలిపారు. అధికారులు చెప్పిన్న విధంగా కంగారుగా సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో కాకుండా పూర్తి నాణ్యతతో నిర్మాణ వనులు పూర్తి స్థాయిలో చేసి నవంబర్ నెలలో వంతెనను అందజేయాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులను చేర్పించాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత పాఠశాల స్థాయికి చేరబోతున్న విద్యార్థులను ప్రభుత్వ హైస్కూల్లోనే చేర్పించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించగలరని చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కే చంద్రశేఖర్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు శుక్రవారం నాడు మండలంలో వలు పాఠశాలలు పర్యటించి ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చేర్పించడం ద్వారా వారికి అవసరమైన అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని వారు వివరించారు. ప్రత్యేకించి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు స్కౌట్ మరియు జిల్లాలో ఏకైక ఎన్సిసి యూనిట్ గల పాఠశాలని వారు విద్యార్థులకు ఈ పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు నేవీ ద్వారా అగ్నివీర్ ఉద్యోగాలకు కూడా ఎంపికయ్యారని వారు ఎన్సిసి కోట ద్వారా ట్రిబుల్ ఐటీ పాలిటెక్నిక్ లో అవకాశాలను సాధించుకున్నారని, పాఠశాలలో చేరడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని విద్యార్థులను మోటివేట్ చేశారు. క్రీడలకు సంబంధించి పాఠశాల ద్వారా ఎంతో మంది క్రీడాకారులు తగిన గుర్తింపును తీసుకొచ్చి ఉన్నత శిఖరాలను అధిరోహించినట్లు విద్యార్థులకు ఈయాదాది కూడా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి జరుపుతన్నట్లు ఈ సందర్భంగా హెచ్ఎం వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి మామిడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్ రమేష్, ఆర్ చిట్టి బాబు, మురళి మాస్టర్, ఎం కృష్ణారావు, ఎస్ రమేష్, కె.వి.ఆర్ మూర్తి, ఆర్ రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ చొరవతో చినదుంగాడకు త్రాగునీరు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వీలుపర్తి పంచాయతీ శివారు చిన దుంగాడ గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ శానాపతి లీల అప్పారావు చూపడంతో గ్రామస్తులకు త్రాగునీటి సమస్య తీరింది.గ్రామంలో రక్షిత మంచినీటి పథకం డైరెక్ట్ పంపింగు పనిచేయక త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి రక్షిత మంచినీటి బోరు బావి శుభ్రం చేసి నప్పటికి బోరు బావికప్పుకుపోవడంతో త్రాగు నీటీకి గ్రామస్తులు ఇబ్బంది పడేవారు.ఈ విషయంపై గ్రామ సర్పంచ్ శానాపతి లీలా అప్పారావు స్పందించి కొత్తగా బోరు బావి తీయించి గ్రామస్తులకు త్రాగు నీరు అందించడంతో సర్పంచ్ చోరవ పట్ల గ్రామస్తులు హార్షం వ్యక్తం చేశారు.

భారత వాయుసేనలో అగ్నివీర్ వాయు ఉద్యోగాలకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : విజయనగరం సెట్విజ్ వారి ద్వారా భారత వాయుసేనలో అగ్నివీర్ వాయు (మ్యుజిషియన్) ఉద్యోగాలకు ఆన్ లైన్ ద్వారా అవివాహిత స్త్రీ మరియు పురుష అభ్యర్థుల నుండి దరఖాస్తులకు ఆహ్వానము. భారత వాయుసేనలో అగ్నివీర్ వాయుసేన ఉద్యోగాలకు అవివాహిత స్త్రీ మరియు పురుష భారతీయ అభ్యర్థుల నుండి ఆన్ లైన్ దరఖాస్తుల స్వీకరణ తేదీ:21.04.2025 నుండి తేదీ:11.05.2025 వరకు https://agnipathvayu.cdac.in వెబ్‌సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవలెను.

గ్రామాలు అభివృద్ధి పదంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-లక్కవరపుకోట : గ్రామాలు అభివృద్ధి వథంలో నడిపించడమే కూ ట మీ ప్రభుత్వ లక్ష్యమని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని జమాదేవిపేట నుంచి నందీశ్వరుడు కల్లాలు మీదుగా రంగాపురం వెళ్ళు రహదారి నిర్మాణానికి శంకుస్థావన చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుమారు 20 లక్షలు రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు, సైడ్ కాలువలు నిర్మాణానికి ప్రభుత్వము మంజూరు చేసిందని ఆమె తెలిపారు. త్వరితగతిన ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు కరేడ్ల ఈశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కే ఈశ్వరరావు, కాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌గా వల్లూరు రాము బాధ్యతలు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలోని పాలవలస సర్పంచ్ పొట్నూరు కనకమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి చెందడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న వల్లూరు రాము పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ సమక్షంలో సర్పంచ్‌గా శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వల్లూరు రాము మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు సహకరించాలని ఆయన కోరారు. ఎంపీపీ పొట్నూరు సన్యాసినాయుడు, ప్రమీల సహకారంతో పనిచేస్తానని అన్నారు.అనంతరం సర్పంచ్ ను సన్మానించిన ఎంపీపీ ప్రతినిధి, మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, గ్రామ పెద్దలు, పెద్దలు పాల్గొన్నారు.

ఆత్మ రక్షణ కోసం కరాటేపై అవగాహన

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం ప్రభుత్వ బాలికల పాఠశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గజపతినగరం ఆధ్వర్యంలో మహిళల ఆత్మరక్షణ కోసం కరాటే పై అవగాహన కల్పించారు. ఏడాది పాటు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రస్తుత సమాజంలో మహిళలపై దాడుల నేపథ్యంలో వాటిని ఎదుర్కోవడానికి ఇది దోహద పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం రమేష్ కుమార్ మరియు విద్యార్థినిలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీలో భారీగా చేరికలు

విశాలాంధ్ర-డెంకాడ : నెల్లిమర్ల నియోజకవర్గంలోని డెంకాడ గ్రామపంచాయతీ లో (గత ఎన్నికలలో బహుజన సమాజ్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసిన) కర్రీ కృష్ణ కర్రీ చిన్నారి దంపతులు శుక్రవారం బిజెపి తీర్థం పుచ్చుకున్నారు ఆయన ఆధ్వర్యంలో మండల బిజెపి అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ 30 కుటుంబాలు బహుజన సమాజ్వాది పార్టీ నుండి బిజెపిలోకి జాయిన్ అయ్యారు ఈ సందర్భంగా వారిని రాజేష్ వర్మ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డెంకాడ గ్రామపంచాయతీ నుండి స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరిన వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో బిజెపి ఎదుగుదలకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ రెడ్డి పావని నియోజకవర్గ కన్వీనర్ బూర్ల శ్రీధర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగంలో సెంచూరియన్ యూనివర్సిటీ సహకరించాలి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : వ్యవసాయం, ఉద్యాన వనాల అభివృద్ధిలో డ్రోన్ల వినియోగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోరారు. శుక్రవారం సెంచూరియన్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్.రాజు కలెక్టర్‌తో భేటి అయ్యారు. సెంచురియన్ యూనివర్సిటీలో చేపడుతున్న కోర్సుల వివరాలను, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణలను గురించి ఛాన్సలర్ కలెక్టర్‌కు వివరించారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి తాము సిద్దంగా ఉన్నామని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో అమలుచేస్తోన్న కోర్సులు, నైపుణ్య శిక్షణలు, సీడాప్ ఒప్పందం గురించి వివరించారు. ప్రస్తుతం ఇంజనీరింగ్, పారా మెడికల్, అగ్రికల్చర్, మేనేజ్మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నామని, వాటితోపాటు యువతకు శిక్షణనిచ్చేందుకు అన్నిరకాల నైపుణ్య శిక్షణలు ఇవ్వడానికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంతకుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ త్వరలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా యువతకు నైపుణ్య శిక్షణ కోర్సులు ప్రారంభించనున్నట్టు తెలిపారు. అలాగే డ్రోన్లతో వ్యవసాయం ఇతర రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అంబేద్కర్ స్పందిస్తూ తాను త్వరలో విశ్వవిద్యాలయాన్ని సందర్శిస్తానని చెప్పారు. వ్యవసాయంలో, ప్రస్తుతం మామిడి పంట ఉన్నందున తెగుళ్ల నివారణకు డ్రోన్ల ద్వారా కృషి చేయాలని కోరారు. అనంతరం డిఆర్ఓ శ్రీనివాస మూర్తిని కలిశారు.

13న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష

పాఠశాల ప్రిన్సిపాల్ యు.ఉషారాణి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బక్కునాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఈనెల13న 5వ తరగతికి అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యు. ఉషారాణి తెలిపారు.ఆదివారం జరగబోయే 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 127మంది దరఖాస్తులుచేసుకోగా, ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్షకు 76 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.5వ తరగతికి ఉదయం 10 గంటలు నుండి 12 గంటలు వరకు,అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు 2 గంటలు నుండి 4.30 గంటలు వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు http//apbragcet.apcfss.in వెబ్సైట్‌లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని, ఆధార్ కార్డు, బ్లూ లేదా బ్లాక్ పెన్‌తో హాజరవ్వాలని ఆమె తెలిపారు. పరీక్షలకు పర్యవేక్షణ అధికారిగా కోప్పర్ల పాఠశాలలో పీజీటీ సోషల్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కే.సీతారామ్‌ని నియమాంచారని ప్రిన్సిపాల్ ఉషారాణి తెలిపారు.

ఒంటిపూట బడులలో అదనపు తరగతులు నిర్వహించరాదు

మండల విద్యాశాఖ అధికారులు కె.మోహన్‌రావు, యు.వి.యస్ శివాజీవర్మ

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలో ప్రస్తుతం ఒంటిపూట బడులు ప్రారంభం కావడం జరిగిందని, ఈ క్రమంలో మధ్యాహ్నము నుండి అదనపు తరగతులు ఎవ్వరూ కూడా నిర్వహించరాదని మండల విద్యాశాఖ అధికారులు కె.మోహన్ రావు యు.వియస్.శివాజీవర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున, విద్యార్థులు వడదెబ్బకు గురికావలసి వస్తుందని, అందుకే అదనపు తరగతులు ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ పాఠశాలలలోనూ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించరాదని వారు స్పష్టం చేశారు. అలా కాకుండా అదనపు తరగతులు నిర్వహించినట్లతే వెనువెంటనే అదనపు తరగతులను తొలగించాలని తెలిపారు. స్కూల్ జరుగుతున్న సమయంలో పిల్లలకు అందుబాటులో త్రాగడానికి నీరు అందుబాటులో ఉండే విధంగా స్కూల్ హెచ్.ఎంలు తగు చర్యలు చేపట్టాలని తెలిపారు.లేనియెడల డీఈఓ ఆదేశాల మేరకు ఆ పాఠశాలలపై కఠిన చర్యలను గైకొంటామని వారు హెచ్చరించారు.

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్.పి.హెచ్. నియోజకవర్గ కార్యదర్శి గర్బాపు రమేష్

విశాలాంధ్ర-బాడంగి/బొబ్బిలి : బడుగు బలహీన వర్గాల వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమం బాడింగి మండలంలో ఉన్న పూడి వలసలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి బొబ్బిలి నియోజకవర్గం కార్యదర్శి గర్బాపు రమేష్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో ఆఫీస్ వద్ద జయంతి కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను విడుదల చేయడం చేసారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరానికి బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జీవిత చరిత్రను ఆయన చేసిన త్యాగాలను. ఆశయాలను తెలియజేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాడంగి సబ్ ఇన్స్పెక్టర్ జె.తారకేశ్వరరావు . సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, రైతు కూలీ సంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షులు వెలగాడ కృష్ణ తోపాటు పలువురు ప్రముఖులు హాజరవుతారని. అన్నారు. అనంతరం సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్రావు. తదితరులు పాల్గొన్నారు.

అంతరపంటగా నవధాన్యాల సాగు ఎంతోమేలు : డిపిఎమ్ ఆనందరావు



విశాలాంధ్ర-కొత్తవలస : ప్రధాన పంటలైన నువ్వులు, చిరుధాన్యాల సాగులో అంతర పంటగా నవధాన్యాలను సాగు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని జిల్లా ప్రకృతి వ్యవసాయ డిపిఎం ఆనందరావు సూచించారు. మండలంలోని దెందేరు గ్రామంలోని రైతు ఉత్పత్తిదారుల సంస్థ, మండల సమాఖ్య ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ.వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక నవధాన్యాలకిట్ల తయారీ, పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నువ్వులు, చిరుధాన్యాల పంటలలో నవధాన్యాల విత్తనాలు కలిపి అంతర పంటల సాగు చేయడం ద్వారా రైతులకు ఖర్చు తగ్గి.. నికర ఆదాయం పెరుగుతుందని, అంతర పంట సాగుతో భూసారం పెరుగుతుందని, పంటకు కావలసిన పోషకాలన్నీ అందుతాయని రైతులకు అవగాహన కల్పించారు. ప్రతి రైతు నువ్వులతోపాటు కేజీన్నర నవధాన్యాల విత్తనాలు కలిపి వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థ తయారుచేసిన నవధాన్యాల విత్తనాల కేజిన్నర ప్యాకెట్ ధర రూ.100 చొప్పున రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ హాబ్ అధికారి అరుణ్ కుమార్, నేచురల్ ఫామింగ్ అసోసియేట్ వరప్రసాద్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు హేమ, దుర్గారావు, మాస్టర్ ట్రైనర్ పి.కోటిబాబు, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఎస్. వరలక్ష్మి, విఓఏ సంతోషి, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు శ్రావ్య, శ్యామల, ఉషా, ఐసిఆర్పిలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

ఎస్ఏ-2 పరీక్షలను ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో కూనాయవలస గ్రామ ఎంపియుపి స్కూల్‌లో జరిగిన సిబిఏ3 (ఎస్ఏ-2) పరీక్షలను ఎంఈఓ జే. త్రినాధరావు శుక్రవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనము పథకంను మరుగుదొడ్లను, త్రాగునీటి సదుపాయాన్ని తనిఖీ చేశారు. ఏపిఏఏఆర్ డేటా అప్డేషన్‌ను, విద్యార్థుల అకాడమీక్ లెవెల్స్‌ను, తదితర అంశాలను పరిశీలించారు అని ఎంఈఓ త్రినాధరావు విలేకర్లతో తెలిపారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ వీరాకుమార్ దర్యాప్తు

విశాలాంధ్ర-వేపాడ : వల్లంపూడి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ బొడ్డు దేవిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు విషయంపై విజయనగరం ఎస్సీ ఎస్టీ సెల్ డిఎస్పి ఎం.వీరాకుమార్ శుక్రవారం గుడివాడ గ్రామంలో దర్యాప్తు చేపట్టారు. అలాగే ఫిర్యాదు దారుడైన గుడివాడ మోహన్ తదితరులను సంఘటన విషయమై అడిగి తెలుసుకున్నారు. అలాగే చుట్టుపక్కల ఉన్న కొంతమందిని సంఘటన విషయమై అడిగి తెలుసుకున్నారు. ఇంకా పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట రూరల్ సి.ఐ ఎల్.అప్పలనాయుడు పోలీసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అవంతిలో క్యాంపస్ డ్రైవ్

విశాలాంధ్ర-భోగాపురం : మండలంలో బసవ పాలెం అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. హైదరాబాద్ టెక్ మహేంద్ర బహుళ జాతి కంపెనీకి చెందిన హెచ్ఆర్ టీం ఇంటర్వ్యూలు చేపట్టారు. ఈ జాబ్‌మేళాలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వందమంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటిగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించి, అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ నిర్వహించి,60 మంది ఇంజనీరింగ్ విద్యార్థులను సెలెక్ట్ చేసారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు సంవత్సరానికి మూడు లక్షల ప్యాకేజ్ ఇవ్వనున్నారని అవంతి రీసెర్చ్ అండ్ టెక్నాలజికల్ అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి గోవిందరావు తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమంలో అవంతి కళాశాలల ప్రతినిధి ముత్తంశెట్టి మహేష్, వైస్ ప్రిన్సిపల్ కే భాస్కరరావు, ఏవో జి అశోక్ కుమార్, ప్లేస్మెంట్ ఇంచార్జ్ కే శ్రీనివాసరావు, కళాశాల వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన-పశు వైద్యశాల వైద్యాధికారి గాయత్రి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : మండలంలోని లింగంపేట గ్రామంలో శుక్రవారం మూగ జీవాలైన లేగ దూడల ప్రదర్శన నిర్వహించినట్లు మండల కేంద్రం పశు వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. ఈ ప్రదర్శ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల మిషన్ కింద జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ ప్రదర్శనలో 50 మంది రైతులకు గాను 48 ఆడదూ డ పె య్యా ల పాల్గొన్నారు. ఇందులో ఆరోగ్యంగా, సరైన సంరక్షణలో ఉన్న వాటికి మొదటి, రెండవ, మూ డ వ బహుమతులు ఇవ్వడం జరిగిందని, పాల్గొన్న రైతులందరికీ బహుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భీమాలి, మల్లి వీడు పశు వైద్యాధికారులు సత్యనారాయణ, తులసి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా సీతంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకుని గాజుల రేగ వద్ద ఉన్న సీతం క్యాంపస్‌లో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్స హించడం, దాని ప్రాణాలను రక్షించే ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం అనే లక్ష్యంతో సీతం ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈశిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొనడం ద్వారా సామాజిక బాధ్యత, ఐక్యత బలమైన భావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వాలంటీర్లు మొత్తం 100 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం శశిభూషణరావు, ప్రిన్సిపల్ డివి రామమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, నరేంద్రకుమార్ తదితరులను సన్మానించారు.

జోరుగా ఎన్రోల్మెంట్ డ్రైవ్

విశాలాంధ్ర-బాడంగి : స్థానిక బాడంగి జడ్పీ పాఠశాల ఉపాధ్యాయులు మండలంలో గల వివిధ గ్రామాల్లో ఉన్న విద్యార్థులను నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలో చేర్చు కోవటానికి జోరుగా ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టామని హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాఠశాలలో ప్రతీ ఏడాది ట్రిపుల్ ఐటి, జాతీయ ఉపకార వేతనాలకు ఎన్నిక అతున్నారని పదో తరగతిలో కూడా డివిజన్ ప్రథమ స్థానం లభించిందన్నారు. అమ్మాయిలకు అబ్బాయిలకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం ఉందన్నారు. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన ఉంటుందన్నారు. విశాల క్రీడా మైదానం జాతీయ స్థాయిలో క్రీడాకారులకు మెడల్స్, దివ్యాంగులకు ప్రత్యేక భోదన సౌకర్యం ఉందని చేపడుతున్నామని అన్నారు. కావున ప్రతీ ఒక్కరూ మా పాఠశాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొల్లి ఈశ్వరరావు, శంకరరావు, సత్యన్నారాయణ, తిరుపతి, శ్రీను, బంగారునాయుడు, రామకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలంలో శ్రీ తత్వమశీ ధర్మ శాస్త అయ్యప్ప సన్నిధానం రెడ్డిపేటలో ఉరిటి రమణ గురుస్వామి మరియు పుర్రేయవలస అయ్యప్ప సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీ అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్బంగా శుక్రవారం నాడు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పల్లకి ఊరేగింపు మరియు ఆయా అయ్యప్ప సన్నిధానాల్లో ప్రత్యేక పూజలు చేసి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా ముఖ్య అతిధులుగా పాల్గొన్న జిల్లా వైస్సార్ పార్టీ కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాల నాయుడు, నియోజకవర్గం వాలంటీర్ల విభాగం అధ్యక్షులు బెల్లాన త్రినాథరావు పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంది పాపినాయుడు, గవిడి సురేష్, కంది దుర్గారావు, శ్రీను, వర్మ, ప్రభాత్ కుమార్, వెంకీ సత్యన్నారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : విజయనగరం కలెక్టరేట్ దగ్గర జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కిల్లంపల్లి ఆచారి జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్‌తో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విగ్రహానికి మాలధారణ చేసి, ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘసంస్కర్తగా, సామాజికవేత్తగా, సమసమాజస్థాపనకై అహర్నిశలు కృషి చేసి,కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి, రచయిత ఆ మహనీయుడికిదే ఘననివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో టేకి సత్యనారాయణ, కట్టోజు సత్యనారాయణ మూర్తి, పట్నాల శ్రీనివాసరావు, ఏదాకుల గోవింద ఆచారి, సింహాద్రి నాని ఆచారి, పలువురు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : సామాజికతత్వవేత్త, సంఘసేవకుడు

జ్యోతీరావ్ పూలే జన్మదిన వేడుకలను జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతీరావ్ పూలే చిత్ర పటానికి పూలమాలవేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు,మహిళోద్ధరణకు జ్యోతీరావ్ పూలే విశేషంగా కృషి చేసి, సమాజంలో మార్పు తీసుకొని వచ్చారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి కోసం పని చేసి, తక్కువ కులాల ప్రజలు, మహిళలకు విద్యను అందించేందుకు ప్రయత్నాలు సాగించి, ప్రసిద్ధి చెందారన్నారు. బాలికలు విద్యను అభ్యసించేందుకు పాఠశాలలను, వితంతువుల కోసం ఒక గృహాన్నిస్థాపించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో మహిళాభ్యున్నతికి కృషి చేసారన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలు అభివృద్ధి చెందాలని, అందుకు వారు విద్యావంతులు కావాలని, మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ప్రారంభించారన్నారు. స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని అభిప్రాయ పడ్డారన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని భావించిన జ్యోతిరావ్ పూల్ తన భార్య సావిత్రిబాయి పూలేని విద్యను అభ్యసించేందుకు పాఠశాలలకు పంపి, మహిళలు విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారన్నారు. వితంతువుల పునర్వివాహాలను కోసం ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చి, మహిళలకు అండగా జ్యోతీరావ్ పూలే నిలిచారన్నారు. అటువంటి మహనీయుడు నేడుమన మధ్య లేకపోయినప్పటికీ, వారి జన్మదినం రోజున వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని, జ్యోతీరావ్ పూలేసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, ఆర్ఐ టి.శ్రీనివాస రావు, ఎఓ వి.శ్రీనివాసరావు, ఆఫీసు పర్యవేక్షకులు టి.రామకృష్ణ, వెంకటలక్ష్మి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : ఆర్టీసీ కాంప్లెక్స్ గ్యారేజ్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ప్రజా రవాణా అధికారి అప్పలనారాయణ, ఈ సందర్భంగా

మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఔన్నత్యాన్ని వివరిస్తూ వారి జీవిత విశేషాల్ని మననం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు బూషణం ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసరావు, కార్గో ఏటీఎం దివ్య సూపర్వైజర్లు సెక్యూరిటీ సిబ్బంది, పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

విజయనగరం : దేశ ఆధునిక వైతాళికుడు మహాత్మా

జ్యోతిరావు పూలే అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పునరంకితమవుదామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు జరిగాయి.పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సమాన హక్కుల పోరాటానికి నాంది ప్రస్థానం చేశారన్నారు. అంతేకాకుండా 1848లో పూణేలో జ్యోతిరావు పూలే బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించి బాలికా విద్యకు అంకురార్పణ చేశారన్నారు. విద్యను విస్తీకరణకు సమర్థించిన తొలి వ్యక్తిగా ఆయన చరిత్ర పుటల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, టిపిఆర్ఓ సింహాచలం, ఉద్యోగ సంఘం అధ్యక్షులు నర్సింగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వంగర : జ్యోతిరావు పూలే 198 జయంతి సందర్భంగా

వంగర మండల కేంద్రంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి దళిత బహుజన జేపీసీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత, బహుజన జేపీసీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు, డివిఎంసి సభ్యుడు మజ్జి గణపతి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపడానికి, సామాజిక విప్లవ నాందికి జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎం గణపతి రావు మాట్లాడుతూ దళిత, బహుజనుల అభ్యున్నతికి జ్యోతిరావు, సావిత్రిబాయి పూలేలు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. అవిద్య, కుల వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప ధీరుడు అని, ఆయన ఆశయ సాధనకు అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కారు. రామారావు, తిర్లంగి సింహాచలం, ఎజ్జల సుధీర్, భాస్కరరావు, బలరాం, మజ్జి ఉదయ్‌రామ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విజయనగరం ఫోర్ట్ : కలెక్టరేట్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా యువజన అధ్యక్షుడు సప్ప ప్రసాద్ పూలమాలవేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే జీవితం ఆదర్శనీయం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన చేసిన సేవలు చిరస్మనీయం ఆ రోజుల్లోనే పెత్తందారులను ఎదిరించి తన భార్య అయినటువంటి సావిత్రిబాయి పూలేని చదివించి దేశంలోనే మొట్టమొదటి బాలిక పాఠశాల మిత్రుల సహాయ సహకారాలతో తానే నెలకొల్పి అందులో భారత దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయునిగా తన భార్యను నియమించి అణగారిన వర్గాల బాలికలకు చదువు నేర్పించగలిగారన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయన రాజీలేని పోరాటం చేశారన్నారు. అందుకే ఇన్నేళ్లు గడిచినా కూడా ఆయన్ని దేశమంతా గుర్తుంచుకోగలుగుతుందన్నారు.. ఆయన ఆశయాలు కొనసాగాలంటే, ప్రభుత్వాలు కులగణన చేపట్టి బీసీలకు రావలసిన సంక్షేమ ఫలాలు నేరుగా ఎక్కడ ఏ అవినీతి జరగకుండా, పేదలకు అందేటట్టు చూసి అలాగే బీసీలకు జనాభా ప్రకారం రాజకీయంగా ఎది గేటట్టు ప్రోత్సహించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో. గిడుతూరి రాము. త్రినాథ స్వామి పప్పు విశ్వనాథం. సిహెచ్ శంకర్. ఎం.త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చీపురుపల్లి : మహిళ అభ్యున్నతతో పాటు బాలికా విద్యా వ్యాప్తికి ఎనలేని కృషి జరిపిన జ్యోతిరావు పూలే భావితరాలకు ఆదర్శనీయుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు .జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని చీపురుపల్లి పాత బస్టాండ్

సమీపంలో గల పూలే విగ్రహమునకు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంటరాని తనం కుల వివక్షత మూఢనమ్మకాలు వ్యతిరేకముగా సమ సమాజ స్థాపన కోసం జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరుగు లేనివని వారు కొనియాడారు. సమ సమాజ స్థాపన కోసం ఎనలేని కృషి జరిపిన జ్యోతిరావు పూలే భావితరాలకు ఆదర్శనీడని ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్సార్సిపి కార్యదర్శి ఇప్పిలి అనంతం, జడ్పీటీసీ ప్రతినిధి, జిల్లా వైస్సార్సీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివానాయుడు, వైస్సార్సిపి చీపురుపల్లి మండల అధ్యక్షులు వరహాలనాయుడు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణిశ్రీనివాస్, నియోజకవర్గం వైస్సార్సిపి యువజన అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ, ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య పువ్వులు దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గెరిడి రామదాసు, ముళ్ళు పైడిరాజు, పొంద్రానికి వాసు, గవిడి సురేష్, అద్దురి కృష్ణ, డి. రాము, ప్రభాత్ కుమార్, డబ్బాడ ఆనంద్, పి. గణేష్, వెంకీ, నాగచైతన్య, మరియు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చీపురుపల్లి : సమ సమాజ స్థాపన కోసం ఎనలేని కృషి

జరిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని చీపురుపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మిషన్గిరి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం నాడుపార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘసంస్కర్త, నిమ్న వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన మహనీయుడు,మహిళా విద్యకై ప్రథమ పాఠశాల స్థాపించిన అభ్యుదయవాది అని పూలే అని, అతని భావాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల మండల అధ్యక్షులు యడ్ల సంతోష్, మీసాల సూరి నాయుడు, కోట్ల శిరీషా రాణి, విక్రం, రమ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ వద్ద

ఉన్ననారాయణ పబ్లిక్ స్కూల్ లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతోత్సవాన్ని నిర్వహించడమైనది. ముందుగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మొయిద నారాయణరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరాని తనాన్ని, కుల వివక తను నిర్మూలించిన మహానీయుడని, అణగారిన వర్గాల హక్కుల గూర్చి పోరాడి వారి అభివృద్ధికి బాటలు వేసిన ఆశాజ్యోతి అన్నారు. పేద పిల్లల విద్యావ్యాప్తికి విశేషంగా కృషి చేసిన సంఘ సేవకుడని ఈయనను ఆదర్శంగా తీసుకొనివిద్యార్థులు నడుచు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భోజరాజపురం పంపుహౌస్‌ను ఎమ్మెల్యే సందర్శన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణానికి మంచినీటి సరఫరా చేసే భోజరాజపురం పంపుహౌస్ ను ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) సందర్శించి వాటర్ వర్క్సు కి సంబంధించి తీసుకోవలసిన చర్యలను పరిశీలించారు.. ప్రస్తుతం ఉన్న లినాలుగు ఇన్ఫిల్టరేషన్ బావులలో ఒకటి పూర్తిగా పాడయ్యిందని, మిగతా మూడింటికీ కూడా సంవృద్ధిగా నీరు రావడంలేదని అధికారులు తెలిపారు. డైస్(గ్యాలరీ) ని ఏర్పాటు చేస్తే నీరు వచ్చే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారి తెలుపగా మున్సిపల్ అధికారులు మరియు ఇరిగేషన్ వారు చర్చించుకుని ఒక పరిష్కారం రేపటికల్లా తెలియజేయాలని సూచించారు.. అలానే,వాటర్ లీకేజులపై ప్రత్యేక శ్రద్ధవహించాలని ఆదేశించారు. ఈ రెండు నెలల్లో వేసవి ఎద్దడి దృష్ట్యా అదనంగా రెండు బోరు బావులను తియ్యించేందుకు పనులను ప్రారంభించారు. వీటితో పాటుగా, మరొక ఇన్ఫిల్ట్రేషన్ బావిలి నిర్మించేందుకు కావలసిన నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే బేబీ నాయన అన్నారు.అలాగే, డ్రింకింగ్ వాటర్ స్కీమ్ కింద వేగావతి నది నుండి బాడంగి (15 గ్రామాలు) మరియు దత్తిరేజేరు (58 గ్రామాలు) మండలాలకు సంబంధించి సుమారు 70 గ్రామాలకు మంచినీటి సరఫరా జరుగుతుందని ఇసుక అక్రమ రవాణా అరికట్టి అండర్ గ్రౌండ్ నీటిని సంరక్షించాలని, అందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. అవసరమైతే, పెద్దగెడ్డ నుంచి నీటిని తీసుకువచ్చే ఏర్పాటు



చేస్తానని అన్నారు. తదనంతరం, భోజరాజపురం వద్ద నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను పరిశీలిస్తూ తమ అన్న మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు హయాములో మంజూరు చేసిన భోజరాజపురం బ్రిడ్జి ని గత ప్రభుత్వ పెద్దలు పూర్తిగా నిర్లక్ష్యం వహించడంతో ఎక్కడ పనులు అక్కడే ఉండిపోయాయని ఇప్పుడు మళ్లీ పునఃప్రారంభించామని తెలిపారు. గత పాలకులు నిర్లక్ష్యం కారణంగా ఇప్పుడు కొన్ని కోట్ల రూపాయల అదనపు భారం ప్రభుత్వంపై పడుతోందని, అయినా కూడారైతులకు తాము ఇచ్చిన మాట ప్రకారం ఈ వంతెన పనులు పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం, పెంట మరియు భీమవరం గ్రామాలకు సంబంధించిన పారది ఛానల్ ద్వారా అసలు నీరు రావడంలేదని రైతులు తెలపడంతో సుమారు 4కి.మీ.లు రైతులు(పెంట, పాల్తేరు, భీమవరం రైతులు), నాయకులు, ఇరిగేషన్ అధికారులతో కలిసి నడుచుని వెళ్లి పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆ సమస్య పరిష్కారానికై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిల్ సభ్యులు, ఇరిగేషన్ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 184వ జయంతోత్సవ కార్యక్రమానికి తరలిరావాలి

విశాలాంధ్ర-వంగర : ఈనెల 14న జరగ నున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 184 జయంతోత్సవానికి తరలి రావాలని రాజాం నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి పిలుపునిచ్చారు. గురువారం ఆయన వంగరలో విషయాన్ని వెల్లడించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆధునిక భారతదేశ ప్రముఖ వాస్తుశిల్పులలో ఒకరైన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ జయంతిని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14న భారతదేశం అంబేద్కర్ జయంతిని జరుపుకుంటున్నారు. 1891లో మధ్యప్రదేశ్‌లోని మోవ్‌లో జన్మించిన డాక్టర్ అంబేద్కర్ ఒక న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి గా పేర్కొన్నారు.అంబేద్కర్ జయంతి కేవలం ఆయన జీవితానికి ఒక జ్ఞాపకం మాత్రమే కాదు, సామాజిక న్యాయం, సమానత్వం, మానవ హక్కుల కోసం ఆయన అవిశ్రాంత పోరాటానికి నివాళిగా వర్ణించారు. 14న జరపనున్న ఈ జయంతోత్సవాన్ని ప్రభుత్వం జరపనుందన్నారు. ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతిని ఎందుకు జరుపుకుంటారు?డాక్టర్ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891న జన్మించారు. అప్పటి నుండి ఆ రోజునే సామాజిక సాధికారత మరియకుల ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా ప్రతిఘటన కోసం ఒక పెద్ద ఉద్యమానికి ప్రతీకగా మారిందనీ, అంబేద్కర్ జయంతిగా జరుపుకునే ఆయన జన్మదినం, ఆయన సమర్థించిన స్వేచ్ఛ, సమానత్వం సోదరభావం రాజ్యాంగ విలువలను తిరిగి ధృవీకరించే రోజుగా పరిణామం చెందిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావాలని విజయనగరం జిల్లా కలెక్టర్ కోరినట్లు ఆయనపేర్కొన్నారు.

వెయ్యి రోజులు సంరక్షణతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి

విశాలాంధ్ర-మెరకముడిదాం : వెయ్యి రోజులు సంరక్షణతో బిడ్డకు సంపూర్ణమైన ఆరోగ్యంతో పాటు నిండు నూరేళ్ల జీవితాన్ని ఇవ్వచ్చుని స్త్రీ శిశు సంక్షేమ పర్యవేక్షకురాలు శ్రీదేవి అన్నారు. శుక్రవారం శ్రీదేవి ఆధ్వర్యంలో మండలంలోగల గర్భాం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న నాలుగు అంగన్వాడీ కేంద్రాల సంయుక్త పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వెయ్యి రోజుల తల్లి బిడ్డల సంరక్షణ కోసం గర్భిణీ,బాలింతలను ఓ టీ ఆర్ ద్వారా నమోదు చేయడం, బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి కోసం ఐరన్, కాల్షియం మాత్రలు ఖచ్చితంగా వేసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్త వద్ద నమోదు చేసుకుని ఎత్తు, బరువు గుర్తించి ఆమె కు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందించడం, అలాగే ఇంటి వద్ద సమతుల్య పౌష్టిక ఆహారం తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల సహకారం, ఆనందం, అవసరాలు తప్పకుండా అందించాలన్నారు. పోషకాహారం ఆరోగ్య విద్యను తప్పకుండా గృహ సందర్శనల చేయడం ద్వారా అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం అవగాహన కల్పించాలని సూచించారు, అదే విధంగా బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు అందించడం,6 నెలల వరకు తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని, 7వ నెలకు అనుబంధ పోషకాహారం మొదలు పెట్టడం వలన, ఆహారంలో వైవిధ్యం 7-9 నెలలు,10-12 నెలలు,12-24 నెలలు బిడ్డకు ఎటువంటి ఆహారం రోజుకు ఎన్నిసార్లు కోటరీ రూపంలో ఇవ్వవలసిన అవసరాల గురించి తల్లులకు సమావేశంతోపాటు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ టీచర్స్ ఎస్ పద్మ, జి భారతమాత, జి శైలజ, కళావతి, ఉమ, చినతల్లి, ఏ.ఎన్ ఎం.ఆదిలక్ష్మి, ఆషా వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగ సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఏపీ ఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ రంగ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విశాఖపట్నం అల్లూరు విజ్ఞాన కేంద్రంలో ఏప్రిల్ 12న జరిగే సదస్సును విజయవంతం చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె. రాజశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం విజయనగరంలో విద్యుత్ భవనంతోపాటు పలు సబ్స్టేషన్లలో పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులు, షిఫ్ట్ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితర విభాగాలకు చెందిన కార్మికులను కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్మికులతో ఆయన మాట్లాడుతూ 2022 పిఆర్సి ఏరియర్స్ తక్షణమే ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న పెయిడ్ హాలిడేస్ చెల్లించాలని, విడిఏలు అమలుచేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. 10 సంవత్సరాల ఇన్సెంటివ్ ఇవ్వాలని తదితర ప్రధాన డిమాండ్లు పరిష్కారం కోసం ఈసదస్సు జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరిస్తున్న నేపథ్యంలో కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడుతుందని, వీరందరికీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ.జగన్మోహన్‌రావు, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

6వ తరగతి పరవేశ పరీక్ష తేదీ మార్పు

విశాలాంధ్ర-వేపాడ : ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్ష తేదీ ఈనెల 20నుండి 21వ తేదికి మార్చడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ రావడ ఈశ్వరరావు తెలిపారు. ఆదర్శ పాఠశాలలో 2025-2026 విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకై ఈ నెల20న ఆదివారము నాడు రాష్ట్రవ్యాప్తముగా జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం సందర్భంగా 21వ తేదికి మార్చబడిదన్నారు.కావున దయచేసి ఈ ప్రవేశ పరీక్షతేదీ మార్పుని గమనించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మండలములో ఆదర్శ పాఠశాలలు పనిచేయుచున్న ఆ పాఠశాలల యందే 21న ఉ.10 గం.ల నుండి 12గం ల వరకు నిర్వహించబడే ప్రవేశ పరీక్షకు హాజరుకావాలాని విద్యార్థులు హాల్ టికెట్స్ ని www.cse.ap.gov.in or www.apms.apcfss.in వెబ్‌సైట్స్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన కోరారు.

వాటర్ ప్లాంట్ అనుమతులపై అటకెక్కిన రెవెన్యూ విచారణ

- ల్యాండ్ కన్వర్షన్ చలానానే అనుమతులుగా చూపిస్తున్న కంపెనీ
- పెద్దల వత్తిడితో విచారణ ఆపేసిన రెవెన్యూ అధికారులు..!

విశాలాంధ్ర-విజయనగరం : మండలంలోని జాగరం రెవెన్యూ పరిధిలో సర్వే నెం.249లో బే ప్యూ బెవరేజెస్ పేరుతో భారీ వాటర్ తయారీ కంపెనీ ఏర్పాటు చేశారు. దాదాపు రెండేళ్ళక్రితం ఏర్పాటు చేసిన ఈకంపెనీ అనాటి నుంచి ఉత్పత్తిని కొనసాగిస్తోంది. వ్యవసాయ భూములను కమర్షియల్‌గా వినియోగించుకోవాలంటే తప్పనిసరిగా సదరు వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేయించుకోవాలి. అన్ని అనుమతులు వచ్చిన అనంతరం కంపెనీ ఉత్పత్తి ప్రారంభించాలి. సదరు కంపెనీ యాజమాన్యం మాత్రం కన్వర్షన్‌కు సంబంధించిన ప్రక్రియ లో భాగంగా చలానా తీసి ఆదే కన్వర్షన్‌గా చెప్పుకుంటున్నారు. విశాలాంధ్ర కథనాలతో స్పందించిన జామి రెవెన్యూ అధికారులు దాదాపు రెండు నెలలక్రితం వాటర్ ప్లాంట్‌కు వెళ్ళి పరిశీలన చేయగా అనుమతులు లేవని గుర్తించారు. అయితే చలానా కాఫీని చూపించి కన్వర్షన్ అనుమతులుగా చెప్పడం విశేషం. ఇదే సమయంలో తాము సింగిల్‌విండో విధానంలో అనుమతులు తెప్పుకున్నామని యాజమాన్యం తెలియజేసింది. ఈవిధానం పట్ల స్థానిక రెవెన్యూ సిబ్బందికి అవగాహన లేకపోవడంతో అంతటా విచారణను అటకెక్కించారు. నేటి వరకు వాటర్ కంపెనీ వైపు చూడడం మానేశారు. విచారణ సమయంలో పలువురు అధికార పార్టీ నేతలు రెవెన్యూ అధికారులపై వత్తిడి తెచ్చినట్లుగా సమాచారం. ఈనేపథ్యంలో విచారణను కంపెనీకి అనుకూలంగా చేసినట్లుగా ప్రజలనుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొత్త తహశీల్దార్ పట్టించుకుంటారా..! గత తహశీల్దార్ వాటర్ ప్లాంట్ విషయంలో పట్టించుకోకపోవడంతో పలువురు ప్రజలు నిరుత్సాహం చెందారు. కానీ ప్రస్తుతం కొత్త తహశీల్దార్‌గా భరత్‌కుమార్ బాధ్యతలు స్వీకరించడంతోపాటు రెవెన్యూ విధి విధానాలపై ఆయన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉన్నారనే నేపథ్యంలో కొత్త తహశీల్దార్ వాటర్ ప్లాంట్ అనుమతులపై దృష్టి సారిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. ప్లాంట్ వివరాలను తెలుసుకుని కన్వర్షన్ ప్లాంట్ చలానాలో చూపించిన విధంగా కాకుండా ఎక్కువ ఉండా వంటి అనుమతులపై విచారణ చేస్తారా.. లేక అధికార పార్టీ నేతల పత్తిడికి లొంగిపోతారా అనేది వేచి చూడాల్సి ఉంది మరి.

గిరిజనులకు అన్యాయం చేస్తే ఊరుకోం...

- సాగులో ఉన్న జీడిమామిడి తోటలను తీసుకుని..కొండలపై భూములిస్తామంటే ఎలా..
- సిపియం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం, రెల్లి గిరిజనుల పరిధిలో గల గిరిజనులకు అన్యాయం చేస్తే ఊరుకోమని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ధ్వజమెత్తారు. శుక్రవారం అప్పన్నదొరపాలెం గిరిజన ప్రాంతాల్లో పర్యటించి గిరిజనులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 సంవత్సరంలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణం కోసం 526 ఎకరాల భూమిని భూ సేకరణ పేరుతో ప్రభుత్వం చేపట్టిందని ఆ భూ సేకరణలో ప్రభుత్వం గిరిజనులకు ఇస్తామని నమ్మబలికిన హామీలేవి ఇవ్వకుండా కాలయాపన చేసిందని సూర్యనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. తిరా గిరిజన యూనివర్సిటీ వేరే ప్రాంతానికి తరలిపోయిందని..ఆ భూములను ప్రస్తుతం పోలీస్ గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు బదలాయించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టడాన్ని తమ్మినేని తప్పు పట్టారు. గిరిజన చట్టాల అమలు చేయకుండా, గిరిజనులకు ఎటువంటి హామీలు నెరవేర్చకుండా గ్రేహౌండ్స్‌కు భూములు అప్పగించడానికి రెవెన్యూ అధికారులు ఉత్సాహం చూపుతున్నారని ఆయన మండిపడ్డారు. అమాయక గిరిజనులను గ్రామ సభలో పోలీసులతో బెదిరించి తీర్మానాలపై సంతకాలు చేయించారని, భూములు కోల్పోతున్న రైతుల సంతకాలు సైతం లేకుండా ఇచ్చిన తీర్మానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు అన్యాయం జరిగితే సిపిఎం పార్టీగా ఊరుకునేది లేదని, పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని

ఈ సందర్భంగా హెచ్చరించారు. గిరిజనులకు ఇస్తామన్న భూమికి బదులు భూములను ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని, తప్పుడు నివేదికలతో గిరిజనుల భూముల రికార్డులను తారుమారు చేస్తున్నారని ఇందుకు రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఈ భూముల పై అంతా కుణ్ణంగా పరిశీలించి ప్రజా పోరాటానికి సిద్ధపాతామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి అవసరమైన భూములు మరో ప్రాంతంలో ఇవ్వడానికి సరిపడా ఉన్నప్పటికీ, ఈ ప్రాంతంలో గిరిజనుల పొట్ట కొట్టడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గాడి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

రాయితీ సౌకర్యాలను వివరించి తక్షణమే పన్ను వసూళ్ళను చేపట్టాలి

విశాలాంధ్ర-విజయనగరం : బకాయి ఉన్న పన్నుదారులకు ప్రభుత్వం కల్పించిన రాయితీ సౌకర్యాలను వివరించి తక్షణమే పన్ను వసూళ్ళను చేపట్టాలని అడిషన్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 202- 25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఉన్న పన్ను బకాయిలను ఏక మొత్తంలో చెల్లించినట్లయితే 50% వడ్డీ మాఫీని ప్రకటించిన విషయం పన్నుదారులకు వివరించాలన్నారు. అలాగే 2025-26 ఆర్థిక సంవత్సరం యొక్క పన్ను మొత్తాన్ని ఏక మొత్తంలో చెల్లించినట్లయితే ఐదు శాతం రిబేటు సౌకర్యాన్ని కల్పించిన విషయాన్ని కూడా తెలియపరచాలన్నారు. అందరూ సమిష్టి కృషితో పన్ను వసూళ్ళను వేగవంతం చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ కే.అప్పలరాజు, రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఏసిడిపిఒ సత్యవతి

విశాలాంధ్ర-భోగాపురం : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఏసిడిపిఒ సత్యవతి అన్నారు. పోషకాహార పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం భోగాపురం, ఆమటం రావివలస అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలకు బాలింతలకు, తల్లులకు, కిశోర బాలికలకు రక్తహీనత,వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారం గురించి అవగాహన కల్పించారు. అలాగే పిల్లల్లో మేధాశక్తి, చురుకదనం పెంపొందించేలా ఆటపాటలతో కూడిన విద్య, ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శాంతి లత, అంగన్వాడి కార్యకర్తలు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అపరాలు సాగుతోనే భూమి సారవంతం అవుతుంది : డీపీఎం

విశాలాంధ్ర-బాడంగి : అపరాలు సాగుతోనే భూమి సారవంతం అవుతుందని డిపిఎం ఆనందరావు తెలిపారు. మండలం గజరాయుని వలస ఆర్.ఎస్.కె.లో శుక్రవారం రైతులకు వ్యవసాయ సాగు విధానాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి సారవంతం వాహనగా ఉంటేనే అధిక పంటల దిగుబడి సాధ్యమవుతుందని విషయాన్ని రైతులు గ్రహించాలని కోరారు. పెసలు, మినుము, వేరుశనగ, కొమ్ము శెనగ, కంది వంటి నవ ధాన్యాల పంటల సాగుకు రైతులు ప్రాముఖ్యతను ఇవ్వాలని కోరారు. ఆరుతడి పంటల వలనే రైతులు లాభదకతారని విషయాన్ని గ్రహించాలని కోరారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పంటల సాగులో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎ.ఎ. మెర్సీ మేడం, గ్రామ పెద్దలు, రైతులు సమక్షంలో నవ్వులు విత్తనాల సేకరించే విధానాన్ని తెలియజేశారు. గ్రామ సర్పంచ్ మూడడ్ల సత్యం, ఎం.పి.ఎం. రత్నకుమార్, రామభద్రపురం మండలం ఎం.పి.ఎం. సత్యం రమేష్, తులసి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహరాజా కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక మహారాజా ఫార్మసీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.రామయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ స్నేహపూర్వకంగా మెలగాలని, విద్య పైన పూర్తి స్థాయి ఏకాగ్రత, ముందుచూపు పెంపొందించుకోవాలని సూచించారు. సీనియర్స్ జూనియర్స్‌ని ప్రేమపూర్వకంగా ఆహ్వానించారు. విద్యార్థుల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై పోలీసులు దాడి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : మండలంలోని కిత్తన్నపేట పంచాయితీ రేవలపాలెం దగ్గర్లో పేకాట శిబిరంపై శుక్రవారం పోలీసులు దాడి చేసి 14మంది పేకాట సోదరులను అదుపులోకి తీసుకొని రూ.23,632లు నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిహెచ్ నవీన్ పడాల తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత వలన ఆరోగ్యంగా ఉంటారు

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : మార్చి నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగుతున్న పోషణ పక్వాడా కార్యక్రమంలో కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు పరిశుభ్రత గురించి నవచేతన గురించి రక్తహీనత నివారణ గురించి కార్యక్రమాన్ని అయ్యన్నపేట, గొల్ల వీధి నాగశావు వీధి కుమ్మరి వీధి అంగన్వాడీ కేంద్రంలో తల్లుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ అనురాధ, మేరీ వనిత మాట్లాడుతూ నవచేతన అనగా బిడ్డ పుట్టినప్పటి నుంచి మొదటి సంవత్సరాల వరకు జరిగే అన్ని కార్యక్రమాలలో మంచి ఆహారం మంచి ఆరోగ్య పద్ధతులు పాటించడం. వ్యాధి నిరోధక టీకాలు వేయించడం మరలా బిడ్డకు ఏడవ నెల వచ్చిన దగ్గరనుంచి తల్లిపాలను కొనసాగిస్తూ అనుబంధ పోషకాహారాన్ని అందిస్తూ మూడు సంవత్సరాల వరకు పిల్లలకు తల్లి, తండ్రి, కుటుంబ సభ్యులు, సమక్షంలో ఉన్న ప్రతి ఒక్కరూ బిడ్డపై బాధ్యత తీసుకొని ఆటపాటలు, మాటలు ద్వారా బిడ్డ యొక్క మెదడు శారీరక అభివృద్ధి చక్కగా జరుగుతాయి. ఈ విధంగా అందరూ శ్రద్ధ వహిస్తే ఇక బిడ్డ భవిష్యత్తులో కుటుంబానికి సమాజానికి మంచి పౌరునిగా తీర్చిదిద్దినవారమవుతామని తెలియజేశారు. మంచి ఆహారము అందించడమే కాకుండా అనీమియా పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం చాలా అత్యవసరమని తెలియజేశారు. సంవత్సరం పోషణ అభియాన్

పోషణ పక్వాడా కార్యక్రమం లో నాలుగు థీమ్స్ కలిగి ఉన్నాయి. వెయ్యి రోజుల సంరక్షణపై దృష్టి వహించుట, లబ్ధిదారుల తమంతట తామే పోషణ ట్రాకర్ లో నమోదు చేసుకున్న విధానం పట్ల ప్రచారం చేయుట. కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం నివారించుట, మరియు పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి

ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ నగర్ కాలనీ డాక్టర్.వెంకటేష్, ఎచ్. వి. శ్యామల ఏ.ఎన్.ఎం. అప్పలకొండ తల్లులు, మహిళా కార్యదర్శి బంగారు లక్ష్మి, శ్వేత, అనూష కార్యకర్తలు పుష్ప లక్ష్మీ, రమణమ్మ సాయి లక్ష్మి, కరుణ, పుష్పలత, రామరత్నం పాల్గొన్నారు.

పింఛన్లపై రాద్ధాంతం వైసిపి నాయకులకు తగదు

చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళావెంకటరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : పింఛన్లపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాద్ధాంతం చేయడం సరికాదని చీపురుపల్లి శాసనసభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.3వేలు పింఛను 4000 చేసిందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రూ.4వేలకి పెంచి 3నెలల బకాయిలతో కలిపి రూ. 7వేలు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రూ.2వేల పింఛన్ రూ.3వేలు చేయడానికి వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పట్టిందన్నారు కిమిడి ప్రకటనలో పేర్కొన్నారు. బివైసిపి నాయకులు ఉనికిని కాపాడుకోవడానికి ర్యాలీలు, ఉద్యమాలు చేస్తున్నారన్నారు. కిమిడి కళా వెంకట్రావు ప్రకటనలో తెలిపారు. కొత్త పింఛన్ల మంజూరు చేయడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని కళా పేర్కొన్నారు. ఇప్పటికే లబ్ధిదారుల పేర్లను సేకరించడం జరిగిందని అని ఆయన తెలిపారు. త్వరలో ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేస్తుందన్నారు. ఇంతలోనే వైసిపి నాయకులు పింఛన్లపై కావాలనే రాద్ధాంతం చేయడంతో దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని కిమిడి కళా వెంకట్రావు ఈ ప్రకటన ద్వారా హెచ్చరించారు.

రూ.21.13 కోట్లతో ఎస్.సి. యువత ఉపాధికి కార్యాచరణ ప్రణాళిక

- 506 యూనిట్ల ఏర్పాటు లక్ష్యంతో 2025-26 సంవత్సర ప్రణాళికకు ప్రభుత్వ ఆమోదం
- డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి నుండి అమలుకు శ్రీకారం
- ఎస్.సి.కార్పొరేషన్ ఆధ్వర్యంలో కార్యాచరణ ప్రణాళిక అమలు
- యూనిట్ల ఏర్పాటుకు మే 10లోగా ఎస్.సి.యువత దరఖాస్తు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : జిల్లాలో షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పెద్దఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన వార్షిక కార్యాచరణ ప్రణాళికకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.21.13 కోట్లతో 509 యూనిట్ల ఏర్పాటుకు షెడ్యూల్డు కులాల సేవా సహకార సంస్థ రూపొందించిన ప్రణాళికను భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి రోజైన ఏప్రిల్ 14నుంచి అమలుకు శ్రీకారం చుడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ రుణ ప్రణాళికలో యూనిట్ల ఏర్పాటు చేసిన లబ్దిదారులకు బ్యాంకుల ద్వారా రూ.1174.76 లక్షల మొత్తాన్ని రుణాల రూపంలో బ్యాంకుల ద్వారా అందించనున్నామని, సబ్సిడీ రూపంలో రూ.832.64 లక్షలు అందజేయనున్నామని, లబ్దిదారుని వాటాగా రూ.105.65 లక్షలు వుంటుందన్నారు. షెడ్యూల్డు కులాల యువత ఉపాధి కల్పనకు 32 రకాల స్వయంఉపాధి పథకాల ద్వారా ఆర్థిక సహకారం అందించనున్నట్టు పేర్కొన్నారు. ఒక్కో లబ్దిదారునికి రూ.2.50 నుంచి రూ.20 లక్షల వరకు విలువగల యూనిట్లను ఈ పథకాల ద్వారా ఏర్పాటు చేయించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ రకాల స్వయంఉపాధి అవకాశాలను పొందేందుకు జిల్లాలోని నిరుద్యోగ ఎస్.సి.యువత మే 10వ తేదీలోగా ఎస్.సి.కార్పొరేషన్‌కు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుందన్నారు. ఏప్రిల్ 14వ తేదీ నుంచి ఎస్.సి. నిరుద్యోగ యువతీ యువకులు https://apobmms.apcfss.in వెబ్ సైట్ ద్వారా యువతీ యువకులు తమ దరఖాస్తులు సమర్పించాల్సి వుంటుందన్నారు. ఐ.ఎస్.బి. సెక్టారు కింద 93 టైప్-1 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. రూ.2.50 నుంచి రూ.3 లక్షల వరకు వ్యయంగల యూనిట్లను రూ.256.45 లక్షలతో మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఇందులో సబ్సిడీ 60శాతం, బ్యాంకు రుణం 35శాతం, లబ్దిదారుని వాటాగా 5శాతం వుంటుందన్నారు. ఈ యూనిట్లకు లక్ష రూపాయలకు మించకుండా సబ్సిడీ ఇస్తారని తెలిపారు. ఫ్లవర్ బొకే తయారీ, వర్మీ కంపోస్టు, ఆర్గానిక్ తయారీ, వెబ్‌సైట్ డెవలప్‌మెంట్, ఐ.టి.సర్వీసు, ఎల్.ఇ.డి. బల్బు & ఎనర్జీ సేవింగ్ డివైజ్ అసెంబ్లింగ్, ప్లంబింగ్ &ఎలక్ట్రీషియన్ సర్వీసెస్, వాటర్ బాటిల్స్ రీఫిల్ & ప్యూరిఫికేషన్ కియోస్క్, వాటర్ రీసైక్లింగ్, & అప్ సైక్లింగ్ బిజినెస్‌లలో ఏదైనా యూనిట్ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఐ.ఎస్.బి. సెక్టారు కింద టైపు-2 కేటగిరిలో రూ.999.60 లక్షలతో 260 యూనిట్లు మంజూరు చేయనున్నట్టు కలెక్టర్ తెలిపారు. టైపు-2 కింద రూ.3 లక్షలకు పైగా వ్యయంతో యూనిట్ల ఏర్పాటుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ యూనిట్ల ఏర్పాటులో సబ్సిడీ 40శాతం, బ్యాంకు రుణం 55శాతం, లబ్దిదారుని వాటా 5శాతంగా వుంటుందన్నారు. టైపు-2 కేటగిరిలో మొబైల్ రిపేరింగ్ %c% ఎలక్ట్రానిక్ సర్వీసెస్, సోప్ డిటర్జెంట్ తయారీ, ఫిష్ ఫార్మింగ్(ఆక్వాకల్చర్), అడ్వెంచర్ టూరిజం(ట్రెక్కింగ్, క్యాంపింగ్), మొబైల్ కార్ వాష్ & సర్వీసు, జెరాక్స్, కన్ఫెక్షనరీ, బ్రిక్ కిల్స్ & ఫ్లై యాష్ బ్రిక్ తయారీ, సెరికల్చర్, వాటర్ ప్యూరిఫికేషన్ & ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు, వెల్డింగ్ & ఫ్యాబ్రికేషన్ యూనిట్, జ్యూట్ బ్యాగ్ & ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్షన్ మేకింగ్, సోలార్ ఎనర్జీ ప్రొడక్ట్ సేల్స్ & ఇన్ స్టలేషన్, సోలార్ ప్యానల్ అసెంబ్లింగ్ & ఇన్‌స్టలేషన్, కాయిర్ ప్రొడక్ట్, ఫోటోగ్రఫీ %c% వీడియోగ్రఫీ స్టుడియో, ఆయుర్వేదిక్ క్లినిక్ %c% హెర్బల్ మెడిసిన్ స్టోర్, జనరిక్ మెడికల్ షాపు, బ్యూటీ పార్లర్, మెడికల్ ల్యాబ్ వంటి 18 రకాల యూనిట్ల ఏర్పాటుకు అవకాశం వుందన్నారు. ఐ.ఎస్.బి. సెక్టారు కింద రూ.10 లక్షలకు పైగా విలువ కలిగిన యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందజేస్తారని, ఇ.వి.బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్లు ఈ కేటగిరిలో ఏర్పాటు చేయవచ్చన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టారు కింద రూ. 3 నుంచి 10 లక్షల విలువగల 152 యూనిట్లను రూ.817 లక్షలతో మంజూరు చేయనున్నట్టు తెలిపారు. ఇందులో సబ్సిడీ 50శాతం వుంటుందని, బ్యాంకు రుణం 45శాతం, లబ్దిదారుని వాటా 5శాతం వుంటుందన్నారు. ప్యాసింజర్ ఆటో, ప్యాసింజర్ కారు, గూడ్స్ ట్రక్ వంటి వాహనాల కొనుగోలుకు అవకాశం వుంటుందన్నారు. అగ్రికల్చర్ సెక్టారులో డ్రోన్ ల కొనుగోలు కోసం ఐదుగురితో కూడిన గ్రూపులకు రుణాలు మంజూరు చేస్తామన్నారు. రూ.40 లక్షల వ్యయంగల ఒక్కో యూనిట్ను ఐదు గ్రూపులకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో రూ.32 లక్షలు సబ్సిడీగా లభిస్తుందని, బ్యాంకు నుంచి రూ.6 లక్షల రుణంగా వస్తుందని, మిగిలిన రూ.2 లక్షల మొత్తం లబ్దిదారుని వాటాగా వుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న స్వయంఉపాధి అవకాశాలను పొందేందుకు అర్హత కలిగిన షెడ్యూల్డు కులాల యువత మే 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కోసం జిల్లా షెడ్యూల్డు కులాల కార్పొరేషన్ ను సంప్రదించాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ముందుగా పట్టణ కేంద్రంలో గల రైతు బజార్ నుండి సీసీ రోడ్డు మరియు డ్రైనేజీల కొరకు 7 లక్షల రూపాయలు, గాంధీ నగర్ రెండవ లైన్‌లో రోడ్డు మరియు డ్రైనేజీల కొరకు 5 లక్షలు, ముంతాజ్ హోటల్ పక్కన 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు అదేవిధంగా మండలంలోని సంత గొరవమ్మ పేట గ్రామంలో 5 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీల కొరకు శంకుస్థాపన చేశారు అనంతరం పోతనపల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న డ్రైనేజీ సైడ్ కాలువలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్ నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్ మరియు మండల కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : స్థానిక ఆర్టీసీ డిపోలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డిపో మేనేజర్ కె.రమేష్ మాట్లాడుతూ తరతరాల అంధకారంలో వర్ణ విభజన, కులాల దొంతరల మధ్య మనిషి నలుగు తున్న రోజులలో కొట్టుమిట్టాడుతున్న రోజులలో ఆనాడు 1827 సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీన జన్మించిన మహాత్మా జ్యోతి రావుపూలే ఎన్నో సామాజిక ఉద్యమాలలో పాల్గొన్నారని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడే ఉద్దేశ్యం తో పూలే సత్య సోదక సమాజ్ అనే సంస్థను స్థాపించి ఎన్నో ఉద్యమాలు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపోలో వున్న రెండు అసోసియేషన్ ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు, ట్రాఫిక్, గ్యారేజ్, ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి సిపిఐ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అర్హులైన పేదలందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఐ నాయకులు పురం అప్పారావు, కండి పల్లి భీముడు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద వారు పేదలతో కలిసి ఆందోళన నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ అరుణ కుమారి కి వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలను ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వ ఆర్థిక సాయం అందించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, పోడు భూములు సాగుచేసుకుంటున్న రైతులకు గిరిజనులకు బోడుపట్టాలు ఇవ్వాలని. గిరిశికర గ్రామాలలో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశామన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రైతులు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

జెడివలసలో పౌష్టికాహార పక్షోత్సవాలు

విశాలాంధ్ర-జామి : ఐసిడిఎస్ నిర్వహిస్తున్న పోషణ పక్వాడ్‌లో భాగంగా ఎస్‌కోట సెక్టార్ పరిధిలోని భీమసింగి క్లస్టర్ పరిధిలో జామి మండలంలోని జెడివలసలో శుక్రవారం పౌష్టికాహార పక్షోత్సవాలు నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్ వైజర్ జి. కృష్ణవేణి అంగన్‌వాడీ చిన్నారుల తల్లులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు, 2ఏళ్ళలోపు చిన్నారులకు 1000రోజుల సంరక్షణపై వివరించారు. పరిశుభ్రత, ఇన్ఫెక్షన్లు సోకకుండా 10 నిమిషాల పాటు చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం తీసుకోవాల్సిన జాగ్రత్తలను అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామంలో 1,2 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, పిల్లల తల్లులు హాజరయ్యారు.